క్లుప్తంగా

దివ్యాంగుల ధ్రువపత్రాల పరిశీలన



ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

పలాస: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలను సంబంధిత అధికారులు గురువారం పరిశీలించారు. పాతపట్నం, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలోని వివిధ మండలాల నుంచి 30 మంది వికలాంగులు హాజరవ్వాల్సి ఉండగా, ఒకరు గైర్హాజరయ్యారు. ధ్రువపత్రాలను పరిశీలించిన వారిలో పలాస మండల ప్రత్యేకాధికారి ఎం.కిరణ్, మెప్మా అధికారులు వర్మ, భాస్కర్, మండల పరిషత్ ఎంవో అనూరాధ తదితరులు ఉన్నారు.

తాగునీటికి అధిక ప్రాధాన్యత



పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ శశిరేఖ

ఇచ్ఛాపురం రూరల్: పంచాయతీలో తాగునీటికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని సర్పంచ్ పిట్ట శశిరేఖ అన్నారు. మండలంలోని మండపల్లి గారపోలమ్మ కాలనీలో రూ.20 లక్షలతో ఇంటింటికీ కుళాయి పనులకు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అమోఘమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పిట్ట మామయ్య, పాతిర్ల వల్లభరావు, భరతుడు బెహరా, రఘు బెహరా, కోట డొంబురు, పితంబరు, ప్రకాష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు టెక్కలి విద్యుత్‌శాఖ ఏఈ ఎం.శివకుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. నౌపడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనులు జరగనుండడంతో అంతరాయం కలుగుతుందన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ఇచ్ఛాపురం: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని పట్టణం, మండలం పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్న కారణంగా పట్టణం, మున్సిపాలిటీ పరిధి రత్తకన్న గ్రామంతో పాటు మండల పరిధిలోని లొద్దపుట్టి, మండపల్లి, బాలకృష్ణాపురం, ముచ్చింద్ర గ్రామాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలివేయనున్నట్లు పేర్కొన్నారు.

గరిష్ట వేతనం పొందేలా చర్యలు

సంతబొమ్మాళి: ఉపాధి వేతనదారులు గరిష్ట వేతనం పొందేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి అన్నారు. మండలంలోని మేఘవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను గురువారం ప్రారంభించారు. పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.సునీతారెడ్డి, ఎంపీటీసీ ఎస్.రాజారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, ఎస్.భీమారావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సింహాచలం, పి.మేనకేతన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల స్వీకరణ

పలాస: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సమస్యల పరిష్కార న్యాయస్థానం గురువారం జరిగింది. దీనిలో భాగంగా వినియోగదారుల నుంచి లిఖిత పూర్వక ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించారు. అంతకుముందు శ్రీవిద్యా వాహిణీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమస్యల పరిష్కార న్యాయస్థానం చైర్మన్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలాస డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఐ.ఎస్.ఆర్ మూర్తి, పలాస ఏఈ వివేకనంద, కాశీబుగ్గ ఏఈ నాగభూషణరావు, మందస ఏఈ ఎల్.యోగి, లైన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యారావుకు ఉగాది సేవా పథకం



సూర్యారావు

కోటబొమ్మాళి: స్థానిక ఫైర్ స్టేషన్‌లో డ్రైవర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బైరి సూర్యారావు ఉగాది పురస్కార సేవా పథకానికి ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యారావుది నరసన్నపేట మండలం మాకివలస గ్రామం. ఈయన 2002లో సోంపేటలో డ్రైవర్ ఆపరేటర్‌గా విధుల్లో చేరారు. అనంతరం పలాస, శ్రీకాకుళం, కొత్తూరులో పనిచేసి ఏడాది క్రితం బదిలీపై కోటబొమ్మాళి వచ్చారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్
- వీఏఏలకు శిక్షణ తరగతులు



మందస: మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్

మందస: భూసార పరీక్షలతో రైతులకు మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ అన్నారు. మండలంలోని బిన్నళమదనాపురంలో భూసార పరీక్షల శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఎంతో ప్రాధాన్యమిస్తోందన్నారు. రైతుల సమస్యలను తెలుసుకోవడానికి రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రైతులు పండించే భూముల సారాన్ని తెలుసుకోవడానికి పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 16 వరకు అవగాహన, శిక్షణా సమావేశాలు నిర్వహించబడతాయని, అనంతరం మట్టి పరీక్షలు చేపడతామన్నారు. అనంతరం బిన్నళమదనాపురం ప్రాంతంలో భూసార పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ మార్పు భవాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీటీసీ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ వెంకటరావు, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.రేవతి, అసిస్టెంట్ డైరెక్టర్ లింగాల వెంకటమధు, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ సనపల కామేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మార్పు వెంకటరమణ, వ్యవసాయ విస్తరణాధికారి బల్లు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి పరీక్షలు తప్పనిసరి

నందిగాం: రైతులు తమ పొలం భూసారం తెలుసుకోవడం కోసం మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.శ్రీకాంత్‌వర్మ సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి పరీక్ష శిక్షణా వారోత్సవాల్లో భాగంగా స్థానిక రైతు భరోసా కేంద్రంలో విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లకు భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ఆర్‌బీకే పరిధిలోని రైతుల పొలాల్లో మట్టి పరీక్షలు చేయాలని వీఏఏలకు సూచించారు. పరీక్షల వలన ఏఏ పంటలు వేయాలో, ఎంత శాతం ఎరువులు వినియోగించుకోవాలో రైతులకు తెలుస్తుందన్నారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నందిగాం శ్యామసుందరరావు, జడ్యాడ జయరాం, సన్యాసిరావు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో దిగుబడులు

ఇచ్ఛాపురం రూరల్: భూసార పరీక్షలు చేసుకోవడం వలన అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండలంలోని బూర్జపాడులో భూసార పరీక్షలపై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల వ్యవసాయ సలహాదారుల చైర్మన్ దక్కత నూకయ్యరెడ్డి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, వైస్ సర్పంచ్ దున్న జోగారావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: భూసార పరీక్షల్లో భాగంగా ప్రతీ రైతుకు చెందిన పొలం నుంచి మట్టి నమూనా సేకరించి భూసారాన్ని తెలియజేయాలని ఎంపీపీ అట్ల సరోజనమ్మ సూచించారు. మండలంలోని నరసింగపల్లి గ్రామంలో భూసార పరీక్షల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ పీడీ కె.కృష్ణారావు, సర్పంచ్‌లు ఆర్.జయమోహన్, బి.రాకేష్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు పి.వైకుంఠరావు, వ్యవసాయ శాఖా ఏడీ బి.వి.తిరుమలరావు, ఏవో జి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

భూసారాన్ని పరిరక్షించుకోవాలి

కంచిలి: ప్రస్తుత పరిస్థితుల్లో భూసారాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొల్లూరు ఆర్‌బీకేలో భూసార పరీక్షల శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.ధనుంజయ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గేదెల దాలయ్య, వైఎస్సార్‌సిపి నేత పైల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: భూసార పరీక్షలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు అన్నారు. మండలంలోని లఖందిడ్డి సచివాలయంలో భూసార పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బమ్మిడి గణపతిరావు, పేడాడ వెంకటరావు, రైతు సమాఖ్య కమిటీ జిల్లా సభ్యుడు కవిటి రామరాజు, ఏవో ఎస్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: వ్యవసాయం లాభసాటిగా ఉండాలంటే కాలానుగుణంగా భూసార పరీక్షలు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్ఈసీహెచ్ ప్రసాద్, ఉద్యానశాఖాధికారి పి.మాధవీలత సూచించారు. మండలంలోని శిలగాం ఆర్బీకేలో మండల స్థాయి అవగాహన శిక్షణ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: భూసార పరీక్షలపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.కిరణ్‌వాణి అన్నారు. మండలంలోని దేవునల్తాడలో రైతులకు భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



టెక్కలి: భూసార పరీక్షల శిబిరంలో పాల్గొన్న ఎంపీపీ సరోజనమ్మ



ఇచ్ఛాపురం రూరల్: భూసార పరీక్షల శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం



నందిగాం: మట్టి పరీక్షపై శిక్షణ ఇస్తున్న ఏవో శ్రీకాంత్‌వర్మ



కంచిలి: మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



కోటబొమ్మాళి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటరావు



కవిటి: మాట్లడుతున్న వ్యవసాయాధికారి ఆర్ఈసీహెచ్ ప్రసాద్

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు



పార్టీలోకి టీడీపీ నేతలను ఆహ్వానిస్తున్న పిరియా విజయ, నర్తు రామారావు, సాయిరాజ్

కంచిలి: వైఎస్సార్‌సీపీతోనే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని మండపల్లి పంచాయతీ పరిధి బంజిరి నారాయణపురం, ఒరియా నారాయణపురం గ్రామాల్లో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేశారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దక్కత లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

మండలంలోని మండపల్లి పంచాయతీ పరిధి బంజిరి నారాయణపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బెందాళం తేజేశ్వరరావు, పాడియా పూర్ణచంద్రరావులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు గురువారం సాయంత్రం ఆ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అలాగే బెందాళం తేజేశ్వరరావుతోపాటు మరో 3 కుటుంబాలు పార్టీలో చేరినట్లు తెలిపారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ఇచ్ఛాపురం రూరల్: అనాథ మృతదేహానికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించి పోలీసులు పెద్ద మనసు చాటుకున్నారు. సుమారు 80 ఏళ్ల వృద్ధుడు కొద్దిరోజులుగా ధనరాజులమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. మూడు రోజులుగా ఎండలు తీవ్రంగా ఉండటంతో గురువారం వడదెబ్బకు గు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పట్టణ హెడ్ కానిస్టేబుల్ రామారావు, రూరల్ పోలీసులు ప్రతాప్, రాంబాబులు వృద్ధుడి మృతదేహానికి దహన సంస్కారాలు చేశారు.



అంత్యక్రియలు పూర్తి చేస్తున్న పోలీసులు

10 ఎకరాల గడ్డివాములు దగ్ధం

వజ్రపుకొత్తూరు: మండలంలోని పాతటెక్కలిలో గురువారం అర్ధరాత్రి వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యుడు బాలక శ్రీనివాసరావుకు చెందిన 10 ఎకరాల గడ్డి వాములు దగ్ధమైయ్యాయి. ఈ ఘటనలో రూ.1.50 లక్షలు మేర నష్టం వాటిల్లి నట్లు అంచనా వేస్తున్నారు. టెక్కలి అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. టీడీపీ కార్యకర్తలే గడ్డివాములు కాల్చారని బాధితులు ఆరోపిస్తున్నారు.

పకడ్బందీగా కిట్లు పంపిణీ

కంచిలి: జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జగనన్న విద్యా కానుక-4 జిల్లాస్థాయి పరిశీలకుడు బి.వి జయభాస్కర్ మండల స్థాయి కమిటీని సూచించారు. ఈ మేరకు స్థానిక జెడ్పీహెచ్ స్కూల్‌లో మండల స్థాయి కమిటీతో ఎంఈవో సప్పటి శివరాంప్రసాద్ అధ్యక్షతన గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జగనన్న విద్యా కానుక కిట్ల మండల స్థాయి స్టాక్ పాయింట్‌గా ఎంపిక చేసిన కంచిలి ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఆయనతోపాటు సర్వశిక్ష సీఎంవో హరికృష్ణ, హెచ్ఎం సీతారాంనాయుడు, ఏపీఎం పి.ఉమారాణి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనుల టెండర్లు ఆమోదం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం సుమారుగా రూ.18 లక్షలతో వచ్చిన టెండర్లను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో అభివృద్ధి పనులకు సంబంధించి 9 అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించి అంశాలను ఆమోదించారు.

ఎన్నాళ్లో వేచిన ఉదయం



టెక్కలి: అలాట్‌మెంట్ ఆర్డర్లను అందజేస్తున్న ఇన్‌చార్జి ఎంఈఓ నాగభూషణరావు



పలాస: నియామక పత్రం అందజేస్తున్న ఎంఈవో శ్రీనివాసరావు

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో డీఎస్సీ-98 ఉపాధ్యాయులు గురువారం తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లోకి చేరారు. ఈ మేరకు ఎంఈవోల వద్ద స్కూల్ అలాట్‌మెంట్ ఆర్డర్లను తీసుకున్నారు. ఈ సందర్భంగా నియామకమైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో తమకు కొత్త జీవితం లభించిందన్నారు. ఆయన మేలును మరువలేమని తెలియజేశారు. – సాక్షి నెట్‌వర్క్



సోంపేట: ఎంఈవో జొరాడు నుంచి నియామక పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులు



కంచిలి: ఎంఈవో శివరాంప్రసాద్ సమక్షంలో నియామక పత్రాలతో ఉపాధ్యాయులు



కవిటి: జాయినింగ్ రిపోర్ట్‌లు స్వీకరిస్తున్న ఎంఈవో ధనంజయ మజ్జి

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'



కంచిలి: జి.నారాయణపురం గ్రామంలో...



సోంపేటలో వృద్ధురాలితో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్



సోంపేటలో స్టిక్కర్లు అతికిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా సాయిరాజ్ తదితరులు



నందిగాం: పెద్దతామరాపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పేరాడ తిలక్ తదితరులు



మందస: భేతాళపురం గ్రామంలో...



కోటబొమ్మాళి: అక్కయ్యవలస గ్రామంలో...



కవిటి: బి.గొనపపుట్టుగ గ్రామంలో...



వజ్రపుకొత్తూరులో...



కోటబొమ్మాళి: కొత్తపల్లి గ్రామంలో...

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును తెలియజేస్తూ, స్టిక్కర్ అతికిస్తున్నారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయన్ని తెలుసుకుంటున్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మారోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు. – సాక్షి నెట్‌వర్క్



సోంపేటలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



సంతబొమ్మాళి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇచ్ఛాపురం: కరపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు



టెక్కలి: కొండభీంపురం గ్రామంలో...



టెక్కలి: అక్కవరం గ్రామంలో...



టెక్కలి: పరశురాంపురం గ్రామంలో....



కవిటి: జగతిలో కార్యక్రమం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ నేతాజీ తదితరులు